క్లుప్తంగా

డ్వాక్రా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేద్దాం



మాచర్ల: పట్టణంలో ప్రతి డ్వాక్రా మహిళ జీవనోపాధికి అవగాహనతో ఆర్థికంగా బలోపేతం కావడం కోసం మెప్మా ఆధ్వర్యంలో రిసోర్స్‌పర్సన్స్ అందరూ కృషి చేయాలని మాచర్ల మెప్మా మిషన్ ప్రాజెక్టు మేనేజర్ ఎం.సుబ్బారావు అన్నారు. పట్టణంలోని మెప్మా కార్యాలయంలో జరిగిన ఆర్‌సీల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరు ఆయా వార్డులలో డ్వాక్రా మహిళా సభ్యుల సంఖ్యను పెంచడంతో పాటు బలోపేతం చేయాలన్నారు. సంక్షేమ పథకాలను వారికి వివరించి జాయింట్ లింకేజి రుణాలు మంజూరయ్యే విధంగా చూడాలన్నారు. అదే విధంగా డ్వాక్రా మహిళల జీవనోపాధికి ఏ వ్యాపారం చేస్తే లాభదాయకంగా ఉంటుందో వివరించాలన్నారు. కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్టు సీఈఓలు అంజలి, రాజశేఖర్‌తో పాటు 31 వార్డుల ఆర్‌సీలు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాపై సమీక్ష సమావేశం

రాజకీయ నేతలతో, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన డీఆర్వో



మాచర్ల: రాజకీయ పార్టీ నాయకులు ఓటర్ల జాబితా సరిచూసుకోవాలని, అధికారులకు సహకరించాలని డీఆర్వో వినయం అన్నారు. మంగళవారం పురపాలక సంఘ చాంబర్‌లో ఆయన రాజకీయ నేతలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా తయారు, ఓట్ల తొలగింపు, చేర్పులపై సమగ్రంగా వివరించారు. ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణబాబు, ఆయా మండలాల తహసీల్దార్లు, వైఎస్సార్‌సీపీ తరఫున వెంకటేశ్వరరావు, టీడీపీ, జనసేన, కాంగ్రెస్, రాజకీయ పార్టీ నేతలు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా పరిశీలన విజయవంతంగా నిర్వహించాలి..

ఓటర్ల జాబితా పరిశీలన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సూపర్‌వైజర్లు, అధికారులు, తహసీల్దార్లు భాగస్వామ్యంతో సంపూర్ణంగా, సమగ్రంగా ఓటర్ల జాబితా ఉండేలా చర్యలు తీసుకోవాలని డీఆర్వో వినయం అన్నారు. మంగళవారం పురపాలక సంఘ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశంలో విధుల్లో ఎక్కడా నిర్లక్ష్యం చేయరాదన్నారు. సమీక్ష సమావేశంలో కమిషనర్ రమణబాబు, తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

శోభాయమానంగా స్నపన తిరుమంజనం

సత్తెనపల్లి: పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్‌లో గల అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, కలియుగ దైవం అలివేలు మంగా పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి వారికి కార్తిక మాసం పురస్కరించుకొని శుద్ధ పౌర్ణమి సందర్భంగా స్నపన తిరుమంజనం శోభాయమానంగా మంగళవారం జరిగింది. శ్రీవారికి వావిలాల స్మృతివనం వద్ద గల తారకరామసాగర్‌లోని కృష్ణానది జలాల దగ్గర కార్తీకమాస పూజలు నిర్వహించి నక్షత్ర, పంచ హారతులను అర్చకులు కనులవిందుగా నిర్వహించారు. సర్వాలంకార భూషితుడైన శ్రీవారు చంద్రప్రభ వాహనంపై వెన్నముద్ద కృష్ణుడి అలంకారంలో ఊరేగింపుగా పురవీధులలో దర్శనమిస్తూ భక్తులకు అభయ ప్రదానం చేశారు. జ్ఞానవైరాగ్య ప్రాప్తికి కార్తిక పున్నమి నాడు హరిహరులను దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తుల విశ్వాసం. అనంతరం దీపోత్సవ సేవ, ఏకాంత సేవ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో అచ్చంపేట విద్యార్థుల ప్రతిభ

అచ్చంపేట: స్టార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రోసూరులో జరిగిన రాష్ట్ర స్థాయి యోగాసనాలు, డాన్స్, స్పోర్ట్స్ పోటీలలో అచ్చంపేట జెడ్పీహెచ్ స్కూలు విద్యార్థులు ప్రతిభ కనబరచినట్లు పీడీ ఆలపాటి సుజాత తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరచిన విద్యార్థులను మంగళవారం హెచ్ఎం సీహెచ్ కళ్యాణి, ఉపాధ్యాయులు అభినందించారు. అండర్ 12 బాలికల విభాగంలో ఆర్.దీప్తి, డి.నిస్సి ప్రథమ, తృతీయ స్థానాలు సాధించినట్లు చెప్పారు. అండర్ 14 బాలుర విభాగంలో డి.అజయ్‌కుమార్, గణేష్‌వర్మ, బి.పోత్రాజులు ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారన్నారు. అండర్ 17 బాలికల విభాగంలో కె.సింధుజ, షేక్ సూఫియాజ్, షేక్ శాయిజ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు, బాలుర విభాగంలో ఆర్.నవదీష్, కె.భానుప్రకాష్ ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించగా ఆర్.అజయ్‌కుమార్, ఆర్.శ్రీనివాస్, డి.వికాస్ సమాన పాయింట్లతో తృతీయ స్థానాలు దక్కించుకున్నారన్నారు. డాన్స్ సోలో అండర్ 14 బాలికల విభాగంలో లూర్దుమేరి ప్రథమ స్థానం సాధించిందన్నారు. ఎస్.మౌనిక, జి.ప్రమీల గ్రూప్ ఫస్ట్, లూర్దుమేరి, అనూరాధ గ్రూపు సెకండ్ స్థానాలు దక్కించుకున్నట్లు చెప్పారు. విజేతలకు బహుమతులు అందచేశారు. వీరంతా జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే అవకాశముందన్నారు.

ప్రజల శ్రేయస్సుకు నిరంతరం కృషి

ఎంపీపీ దాసరి చౌడేశ్వరి

రెంటచింతల: రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మీ అందరి ఆశీస్సులు ఇచ్చి అండగా ఉండాలని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. మంగళవారం రాష్ట్రానికి సీఎంగా జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా రెంటచింతల గ్రామ సచివాలయం–3 పరిధిలో ఆమె వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించి మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సచివాలయం–3 పరిధిలో ఇంటింటికి ఇప్పటి వరకు వివిధ సంక్షేమ పథకాలతో జరిగిన మేలును వివరించారు. ఎన్నికల హామీలలో 99 శాతం సీఎం జగన్ నేతృత్వంలో ప్రభుత్వం అమలుచేసి ప్రజల ఆర్థికాభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. ఇది అందరి ప్రభుత్వమని మీ కుటుంబాలకు సీఎం జగన్ చేసిన మేలు ఒక్కసారి గుర్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సర్పంచ్ పేర్ల చౌడమ్మ, మండల పార్టీ అధ్యక్షులు గొట్టం బ్రహ్మారెడ్డి, వైస్ ఎంపీపీ ఏరువ శౌర్రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పమ్మి సీతా రామిరెడ్డి, మాజీ సర్పంచ్ అల్లం ప్రతాప్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్‌రెడ్డి, దుర్గి మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఆదూరి ఇన్నారెడ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షులు పూజల రామయ్య, ఎంపీటీసీ గాలి ప్రతాప్‌రెడ్డి, పార్టీ నేతలు తుమ్మా ఇన్నారెడ్డి, పేర్ల ముత్తయ్య, కొమ్మారెడ్డి మర్రెడ్డి, ఏరువ ప్రతాప్‌రెడ్డి, పులి ఓబుల్‌రెడ్డి, బి.తిరుపతిరావు, గానుగ పంట బ్రహ్మారెడ్డి, దేవిరెడ్డి నారపరెడ్డి, డేగల సంసోన్ పాల్గొన్నారు.

ఆదర్శంగా నిలుస్తున్న జగన్ పాలన..

మాచవరం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య అన్నారు. మండలంలోని మల్లవోలు గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ముందుగా గ్రామానికి మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ద్వారా సంక్షేమ, అభివృద్ధి పథకాలు వలన చేకూరిన లబ్ధిని తెలియజేసే బోర్డును ఆవిష్కరించారు. ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. వలంటీర్, సచివాలయ వ్యవస్థల ద్వారా ప్రతి కుటుంబానికి మేలు జరిగింది కాబట్టే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరలా సీఎంగా జగన్ కావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వరప్రసాద్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మిరెడ్డి, జెడ్పీటీసీ శివా యాదవ్, వైస్ ఎంపీపీ నన్నేషైదా, ఇన్‌చార్జి సర్పంచ్ బ్రహ్మయ్య, ఈఓపీఆర్డీ వెంగళరావు, నాయకులు నాగు, వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



రెంటచింతలలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జి సర్పంచ్ పేర్ల చౌడమ్మ, ఎంపీపీ చౌడేశ్వరి

సీఎం జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి

వెల్దుర్తి: ఆంధ్ర రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డే ఉండాలని జెడ్పీటీసీ సభ్యుడు రూప్లీ బాలునాయక్ అన్నారు. మండలంలోని కొత్తపుల్లారెడ్డిగూడెం గ్రామ సచివాలయ పరిధిలో మంగళవారం జరిగిన రాష్ట్రానికి సీఎం జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం జగన్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నారన్నారు. అభివద్ధి, సంక్షేమ పథకాలు అమలౌతున్నాయన్నారు. సచివాలయ పరిధిలో సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా రూ.18.20 కోట్లు ఖర్చు చేశారన్నారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేసి సంక్షేమ, అభివృద్ధి పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పల్లపాటి గురుబ్రహ్మం, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అలుగుమల్లి సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కె.పాపిరెడ్డి, గ్రామ సర్పంచ్ బూడిద వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పాండు నాయక్, నాయకులు చింతా ఆదినారాయణ, దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నీలం వెంకటేశ్వర్లు, పంగా చిన కాశయ్య, వలంటీర్లు, గృహసారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కేపీగూడెం సచివాలయంలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు బాలునాయక్

మేలు చేసిన జగనన్నకే మా మద్దతు

కారెంపూడి: పేదల గురించి ఆలోచన చేసిన నాయకుడు జగనన్నే, మాకు జగనన్నే మళ్లీ కావాలని మా నమ్మకం నువ్వే జగన్ అంటూ మండలంలోని నరమాలపాడు గ్రామంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు నినదించాయి. ఏపీకి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం వైఎస్సార్‌సీపీ మండల టీమ్ మంగళవారం రాత్రి నిర్వహించారు. ముందుగా సచివాలయంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల బోర్డును ఆవిష్కరించారు. ఎస్సీ కాలనీలో పర్యటించి ప్రజల స్పందనను తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గుండ్లకుంట వెంకటేశ్వరరెడ్డి, ఎంపీటీసీ చేవూరి భవాని, ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ షేక్ షఫీ, మండల జేసీఎస్ కన్వీనర్ అల్లు వెంకటేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ రామ్మడుగు సైదారావు, మాజీ ఎంపీటీసీ యాకసిరి లక్ష్మితిరుపతిరావు పాల్గొన్నారు.

గొప్ప చారిత్రక వారసత్వం పల్నాడు సొంతం



పల్నాటి ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

కారెంపూడి: పల్నాడుది దేశం గర్వించదగిన గొప్ప చారిత్రక వారసత్వమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. పల్నాటి రణక్షేత్రం కారెంపూడిలో జరగనున్న పల్నాటి వీరారాధన ఉత్సవాల వాల్ పోస్టర్లను ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. పల్నాటి వీరాచార పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ, పల్నాటి వీరాచార పీఠం నిర్వాహకుడు విజయ్‌కుమార్, వీరుల గుడి పూజారులు వైఎస్సార్‌సీపీ నాయకులు పీఆర్కే, పీవీఆర్‌లను కలసి ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరింపజేశారు. డిసెంబర్ 12వ తేదీ కార్తిక అమావాస్య నుంచి ఐదు రోజుల పాటు పల్నాటి ఉత్సవాలు పల్నాటి యుద్ధం జరిగిన కారెంపూడి (కార్యమపూడి)లో జరగనున్నాయని, 12వ తేదీ రాచగావు, 13వ తేదీ రాయబారం, 14వ తేదీ మందపోరు, 15వ తేదీ కోడిపోరు, 16వ తేదీ కళ్లిపాడుతో ఉత్సవాలు ముగుస్తాయని పీఆర్కే వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమావతు ప్రమీలాభాయితేజానాయక్, ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ షేక్ షఫీ, చెన్నకేశవస్వామి ట్రస్టు బోర్డ్ చైర్మన్ చల్లా వీర్లవరప్రసాదరావు, వైఎస్సార్‌సీపీ మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికితీయడానికే ఆడుదాం ఆంధ్ర



మాట్లాడుతున్న ఎంపీపీ దాసరి చౌడేశ్వరి

రెంటచింతల: గ్రామీణ ప్రాంతాలలోని ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలికితీసి వారిని ప్రోత్సహించడానికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. మంగళవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్లేయర్ రిజిస్ట్రేషన్ 2023–24 నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు నిర్వహిస్తున్న ఈ పోటీలను యువత సద్వినియోగం చేసుకుని వారిలో దాగిన ప్రతిభాపాటవాలను మెరుగు పరుచుకుని నైపుణ్యం సాధించాలని ఆకాంక్షించారు. గ్రామస్థాయి నుంచి గొప్ప క్రీడాకారులుగా ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకుని యువత, విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని తమ క్రీడానైపుణ్యాన్ని ప్రపంచానికి చాటాలన్నారు. యువతలో పోటీతత్వ స్ఫూర్తిని పెంపొందించి ప్రోత్సహించడానికి సీఎం జగన్ తలపెట్టిన ఈ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని అధికారులతో కలిసి మండల ప్రజలు విజయవంతం చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారి మహాలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేంద్రారెడ్డి, ఈవోపీఆర్డీ అనంత కోటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

డిసెంబర్ 2,3 తేదీల్లో ప్రత్యేక క్యాంపులు

గురజాల : డిసెంబర్ 2, 3 తేదీల్లో పోలింగ్ బూత్‌ల వద్ద ప్రత్యేక క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని నగర పంచాయతీ కమిషనర్ అన్నదాత మోహన శ్రీనివాస్ తెలిపారు. ఆయన తన కార్యాలయంలో మంగళవారం మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బీఎల్‌వోలు అందుబాటులో ఉంటారన్నారు. అర్హత కలిగిన ఎవరైనా నూతన ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవచ్చని, మరణించిన వారి ఓట్లను తొలగించవచ్చన్నారు. అదే విధంగా ఫారం–8 సంబంధిత బీఎల్‌వోలకు అందించవచ్చన్నారు. ప్రత్యేక క్యాంపులను ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు



వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

పిడుగురాళ్ల: పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావుపూలే వర్ధంతి వేడుకలను బీసీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పాల్గొని ప్రసంగిస్తూ...అంటరానితనం అసమానతలు లేకుండా వెనుకబడిన వర్గాల అభివృద్ధికి పాటుపడిన మహనీయులు పూలే అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేద వర్గాల వారు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఆర్‌టీఏ మాజీ కమిషనర్ రేపాల శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుందుర్తి గురవాచారి, ఎంపీపీ అల్లు సత్యవతి పిచ్చిరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ కొమెర వెంకటేశ్వర్లు, బీసీ సెల్ అధ్యక్షులు కందులూరి శివయ్య, కో ఆప్షన్ సభ్యులు శెట్టుపల్లి పూర్ణ, దాదినబోయిన కొండలు, కొక్కెర శ్రీనివాసరావు, యనుమల వెంకటేశ్వర్లు, పాచమల్ల కొండలు, ఇల్లూరి వెంకయ్య, మణిగొండ్, ఇర్లా గురుస్వామి, కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి కార్యాలయంలో..

పూలే వర్ధంతి వేడుకలకు ఎమ్మెల్సీ, రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు జంగా కృష్ణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ...అణగారిన వర్గాల కోసం పాటుపడిన మహోన్నతమైన వ్యక్తి జ్యోతిరావుపూలే అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడాలన్నారు. జెడ్పీటీసీ జంగా వెంకట కోటయ్య, మాజీ జెడ్పీటీసీ కట్టా వెంకటేశ్వరరెడ్డి, నంద్యాల వెంకటేశ్వరరెడ్డి, వాసవీ కల్యాణ మండపం అధ్యక్షులు ఏలూరి సైదారావు, జీఆర్‌సీసీ మెంబర్ మద్దాలి సుబ్బయ్య, వేమవరం ఎంపీటీసీ శానంపూడి శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ కొక్కెర కొండలు, గోపవరపు హనుమంతరావు, దేవళ్ల బ్రహ్మం, బీసీ నాయకులు కానాల అప్పారావు, నల్లబోతుల నరసింహారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పారదర్శకంగా తుది ఓటర్ జాబితా



సత్తెనపల్లి: పారదర్శకంగా తుది ఓటర్ జాబితా రూపకల్పన జరుగుతుందని సత్తెనపల్లి ఆర్డీవో బీఎల్ఎస్ రాజకుమారి అన్నారు. ఏపీ ఎన్నికల కమిషన్, పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గంలోని అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్–2024లో భాగంగా అక్టోబర్ 27న ప్రచురించబడిన ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు, సూచనలు స్వీకరించారు. నియోజకవర్గ స్థాయిలో గతంలో ఫైనల్ పబ్లికేషన్ నుంచి ఇప్పటి వరకు చేర్చబడిన, తొలగించబడిన, సవరింపబడిన ఓటర్ల వివరాలను తెలియజేశారు. జీరో డోర్ నెంబర్లు, 10 కన్నా ఎక్కువ మంది ఓటర్లు కలిగిన డోర్ నంబర్లు, 100 సంవత్సరాల వయసు పైబడిన ఓటర్ల వివరాల సవరణకు తీసుకున్న చర్యలను వివరించారు. సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని ఏఈఆర్వోలు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులున్నారు.

సీఎం జగన్ పాలన దేశానికే దిక్సూచి

- రూ.16 కోట్లతో కామేపల్లిలో సంక్షేమం, అభివృద్ధి
- ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

మాచవరం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ పాలన దేశానికే దిక్సూచిగా మారిందని, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని గురజాల శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పిడుగురాళ్ల మండలంలోని కామేపల్లి గ్రామ సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో డీబీటీ ద్వారా రూ.10,95,50,592, నాన్ డీబీటీ ద్వారా రూ.2,77,10,776, అభివృద్ధి పనులకు రూ.3 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ఇంటింటికీ కొళాయి పనులు త్వరలో చేపడతామని చెప్పారు. చేసిన మంచిని వివరిస్తూ, ప్రతి గడపను తడుతున్నట్లు తెలిపారు. సంక్షేమ పాలన కావాలంటే మరలా మంచి చేసిన ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి గడపకూ సంక్షేమ పథకాల బ్రోచర్లను అందజేశారు. మండల కన్వీనర్ పిచ్చిరెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు సత్యావతిపిచ్చిరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రామిరెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ షేక్ నాగుల్‌బీసలాం, సొసైటీ అధ్యక్షుడు పిచ్చిరెడ్డి, మాజీ సర్పంచులు వెంకటనర్సమ్మ, వెంకట్రావమ్మ, పద్మావతి, రామిరెడ్డి, నాయకులు పెదపేరిరెడ్డి, రామయ్య, కిష్టయ్య, హనుమంతరావు, గోపి, రంజాన్‌వలి, పేరయ్య, ఏసోబు, వెంకటరెడ్డి, బాలిరెడ్డి, కోటిరెడ్డి, మన్మదరెడ్డి పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాల బ్రోచర్లను అందజేస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

రాజకీయ పార్టీలు సహకరించాలి

పెదకూరపాడు: ఓటరు నమోదు, చేర్పులు, మార్పులకు సంబంధించి రాజకీయ పార్టీల నేతలు సహకరించాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి నాగజ్యోతి కోరారు. మంగళవారం తహసీల్దారు కార్యాలయంలో రాజకీయ పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభ్యంతరాలు తమ దృష్టికి తీసుకురావాలన్నారు.